కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేద్దాం

● కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్

కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మనుమడు కుమ్రం సోనేరావ్

నార్నూర్, అక్టోబర్ 26 : కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేద్దామని కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్ అన్నారు. కుమ్రం భీం 84వ వర్ధంతిలో భాగంగా శనివారం నార్నూర్-జైనూర్ మండల సరిహద్దు పరిధిలోని మరపగూడ, పట్నపూర్ గ్రామ సమీపంలోని చౌరస్తా వద్ద కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆదివాసీ సంప్రదాయ పూజలు చేసి జెండాను ఎగురవేశారు. వర్ధంతి కార్యక్రమంలో కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్ హాజరు కాగా వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన విప్లవ గిరిజనోద్యమ నాయకుడు గోండు వీరుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ భీం ఆశయ సాధనకు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

భీంను స్ఫూర్తిగా తీసుకోవాలి...

కుమ్రం భీంను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్యనందించి ప్రయోజకులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రాయిసెంటర్ సార్‌మేడి మెస్రం దుర్గుపటేల్, గ్రామ పటేళ్లు హన్మంత్‌రావ్, పూసం ఇస్రూ, జాలింషావ్, గంగాధర్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గోపీచంద్, మాజీ ఎంపీటీసీలు జుగ్నాక్ జుగాదిరావ్, కళావతి, మాజీ సర్పంచ్‌లు కేశవ్‌రావ్, బాలాజీ, మడావి రూప్‌దేవ్, కుమ్ర రాహుల్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగోరావ్, డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు పూసం ఇస్రూ, నాయకులు, కుమ్రం భీం కమిటీ నిర్వాహకులు, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి

ఇచ్చోడ, అక్టోబర్ 26 : రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నిస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోరుబాటలో రైతు ధర్నా నిర్వహిస్తే జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులతో జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయించడం సిగ్గు చేటన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన చేపట్టే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, మండల కేంద్రంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు, రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, నాయకులు సుభాష్, అల్తాఫ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు రమేశ్, ప్రవీణ్ నాయక్, సాబీర్, గైకాంబ్లే గణేశ్, మహేందర్ రెడ్డి, మైల మహేశ్, అర్గుల గణేశ్, షేక్ రబ్బాన్, షేక్ ఫరీద్, సచిన్, విక్రమ్, కార్యకర్తలు సంతోష్, షేక్ జావిద్ పాల్గొన్నారు.

కేటీఆర్ ఫ్లెక్సీ దగ్ధం చేసిన తీరును ఖండిస్తున్నాం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ

ఎదులాపురం, అక్టోబర్ 26 : కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి ప్రజాభవన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ తెలిపారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంది శ్రీనివాస్ రెడ్డి అక్రోశంతో, అవగాహన లేమితో మాట్లాడడం మానుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం పేరుతో ఆయన మెడలో చెప్పుల దండవేసి రాక్షస ఆనందం పొందడం ఏమిటి, పోలీస్ దీనిని సుమోటోగా తీసుకొని ఎందుకు కేసులు నమోదు చేయకూడదని ప్రశ్నించారు. ఈ ప్రాంతం అభివృద్ధి పట్ల ప్రేమ ఉంటే ఇచ్చిన 420 హామీలపైన ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయించాలన్నారు. మరోమారు కేటీఆర్‌పైన, మాజీ మంత్రి జోగు రామన్నపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్, దయానంద్, జాదవ్ కృష్ణ నాయక్, సురేందర్, వినోద్, సయ్యద్ జుబేర్ అల్లి, ఖలీమ్, పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ప్రదానం

ఎదులాపురం, అక్టోబర్ 26 : కులవృత్తిదారులకు ఉపాధి కల్పించాలని గొప్ప ఆలోచనతో ప్రధానమంత్రి మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా ఆదిలాబాద్‌లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం పద్మభూషణ్ రాజు, పీఎం విశ్వకర్మ ప్రోగ్రాం అధికారి రాజేందర్, డైరెక్టర్ శ్యామల పాల్గొన్నారు.

ఆధార్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

తాంసి, అక్టోబర్ 26: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్‌లో ప్రభుత్వం నిర్దేశించిన రుసుము రిసిప్టులో ఉన్న దానికంటే డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారని యువకులు తహసీల్దార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. రిసిప్టులో రూ.50 ఉంటే నిర్వాహకులు రూ.200 వసూలు చేశారని వాపోయారు. నిరుపేదలను మీ సేవ, ఆధార్ కేంద్రాల్లో దోచుకోవడం సరైన పద్ధతి కాదని, మరోసారి ఇలా చేస్తే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని యువకులు తహసీల్దార్‌కు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ దగ్గరికి ఏం పోతావ్ చిన్న సమస్య ఇక్కడే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో యువకులు రాములు, నాగారం అశోక్, రేణి రాములు, చౌదరి లింగన్న, మంత్రి రాజు, రమాకాంత్ ఉన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

బోథ్, అక్టోబర్ 26 : బోథ్ ప్రాంతంలో శనగ పండించే రైతులు అధికంగా ఉన్నారని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని శనివారం తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్ రెడ్డిని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి విన్నవించారు. నిర్మల్‌లోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేషన్ చైర్మన్ కార్పొరేషన్ ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచుతామని రైతులు ఆ విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. కలిసిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అబ్రార్, సీనియర్ నాయకుడు షేక్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

తలమడుగు, అక్టోబర్ 26: ఝరి, పున్నగూడ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను శనివారం తహసీల్దార్ రాజమోహన్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని బియ్యాన్ని, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. సరైన విద్య బోధనలతో కూడిన ప్రణాళికలు తయారు చేసుకొని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట ఆర్ఐ, సిబ్బంది ఉన్నారు.

గురుకులం ఆర్‌సీవోగా అగస్టీన్

ఉట్నూర్, అక్టోబర్ 26: గిరిజన గురుకులం ఆర్‌సీవోగా అగస్టిన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలకడంతో పాటు సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్సీవో అనిల్, ప్రిన్సిపాల్ హరిరాం, కార్యాయ సిబ్బంది నరేశ్, సుగుం, వెంకటేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

టీజీఈజేఏసీ కార్యవర్గం ఏర్పాటు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 26: నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి(టీజీఈజేఏసీ) నూతన కార్యవర్గం ఖరారైంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం క్రమశిక్షణగా అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంఘ బాధ్యులుగా ఎన్నుకోబడ్డ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

28న బీసీ కమిషన్ బృందం రాక

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 26 : ఈ నెల 28న రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన అభిప్రాయ సేకరణ 28న ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరంలో ఉంటుందని పేర్కొన్నారు.నిర్మల్ జిల్లాకు చెందిన రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలుపవచ్చన్నారు.

కడ్తాల్ వద్ద లారీ బోల్తా

సోన్, అక్టోబర్ 26 : కడ్తాల్ హైవే రోడ్డుపై శనివారం ఉదయం సంత్ర పండ్ల లారీ బోల్తా పడింది. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో అందులో ఉన్న పండ్లు రోడ్డుపై పడిపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంత్ర పండ్లను తీసుకునేందుకు జనాలు ఎగబడ్డారు.

అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 26: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్తూపం నుంచి ఎస్పీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీసులు బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్, సీఐలు గోపీనాథ్, నైలు, నవీన్, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, మల్లేశ్, రామకృష్ణ, రవీందర్, ఆర్ఐలు రాంని రంజన్ రావ్, శేఖర్, రమేశ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, అక్టోబర్ 26 : మండల కేంద్రానికి చెందిన అల్లం సాయికృష్ణ తండ్రి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ పరామర్శించారు. ఆయన వెంట బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి ఉన్నారు.

ఆర్థిక సాయం

బోథ్, అక్టోబర్ 26: వజ్జర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సోయం గంగా రాం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శుక్రవారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు శనివారం డీఆర్డీవో సాయన్న పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వెంట ఏపీ డీ కృష్ణారావ్, ఏపీవో జగ్దేరావ్, ఎఫ్ఏ శ్యాం, భోజన్న, సత్తయ్య ఉన్నారు.

బోథ్, అక్టోబర్ 26 : సొనాలకు చెందిన పడిగెల రమేశ్ ఇటీవల మృతి చెందాడు. శనివారం రమేశ్‌తో చదువుకున్న 19 97-98 పదో తరగతి బ్యాచ్ మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం రమేశ్ భార్య పద్మకు అందజేశారు. ఇక్కడ శ్రీనివాస్ రెడ్డి, నర్సన్న, సంతోష్, రాజు, రాజేందర్, రాజన్న, రాజేశ్వర్, రాజు, రాజేశ్, సాయి, రాజు